మాయాబజార్ 
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వార్త న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి
DOWNLOAD
: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-09-2025,గురువారం

## తెలంగాణలో భారీ వర్షాలు




.గురువారం, శుక్రవారం, శనివారాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది.

.గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని కూడా సూచించింది.

. ముఖ్యంగా నదీ, వాగుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

.విద్యుత్ లైన్లు, నీటి పైపుల దగ్గర జాగ్రత్తగా ఉండాలి

**హైదరాబాద్,సెప్టెంబర్25:** రాష్ట్రంలో వచ్చే కొన్ని రోజులు వర్షాలు ముమ్మరంగా కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణశాఖ స్పష్టంచేసింది.గురువారం,శుక్రవారం,శనివారాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది.ఉరుములు,మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని అధికారులు హెచ్చరించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అత్యవసర పనుల కోసం తప్ప బయటకు వెళ్లవద్దని సూచించారు.గురువారం మంచిర్యాల,నిర్మల్,నిజామాబాద్,జయశంకర్ భూపాలపల్లి, ములుగు,మహబూబాబాద్,వరంగల్,హన్మకొండ,జనగాం,నల్లగొండ,సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. అలాగే గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని కూడా సూచించింది.శుక్రవారం మరిన్ని జిల్లాలకు హెచ్చరిక శుక్రవారం ఆదిలాబాద్,కుమ్రం భీం ఆసిఫాబాద్,మంచిర్యాల,నిర్మల్,నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి,ములుగు,భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్,వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు కూడా ఎల్లో అలర్ట్ ప్రకటించింది.శనివారం నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి,మెదక్,కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.ఇతర జిల్లాల్లో వర్ష సూచనలు ఆదిలాబాద్,కుమ్రం భీం,మంచిర్యాల,జగిత్యాల,సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి,ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం,సిద్దిపేట,యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల జిల్లాల్లో కూడా అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ జిల్లాలకు కూడా ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.ప్రజలకు సూచనలు రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం పూర్తిగా మారబోతుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా నదీ, వాగుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.అదనంగా తుపానుగాలులు వీచే అవకాశం ఉన్నందున చెట్ల క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని వాతావరణశాఖ హెచ్చరించింది.విద్యుత్ లైన్లు,నీటి పైపుల దగ్గర జాగ్రత్తగా ఉండాలని,అవసరమైతే స్థానిక అధికారుల సూచనలు పాటించాలని కోరింది. తెలంగాణలో రాబోయే మూడు రోజులు వర్షాల బారిన పడే అవకాశం ఎక్కువ.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ.1618 కోట్లు చెల్లింపు

**హైదరాబాద్,సెప్టెంబర్25:**ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్దిదారులకు రూ.1612.37 కోట్ల రూపాయలను విడుదలచేసినట్లు హౌసింగ్‌కార్పొరేషన్ మేనేజింగ్‌డైరక్టర్ వి.పి.గౌతం తెలిపారు.అర్హులైన పేదలందరికీ సొంత ఇంటి వసతి కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదనీ,ఈ పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.12 లక్షల ఇళ్ల పనులు ప్రారంభం కాగా,ఇంతవరకు సుమారు ఒక లక్షా యాభై వేలకు పైగా చెల్లింపులు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటి నిర్మాణపు పనుల దశలను బట్టి లబ్ధిదారులకు విడతల వారీగా మొత్తం 5 లక్షల రూపాయలను వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నామన్నారు.లబ్ధిదారుల్లో ఎవరికైనా బిల్లు మొత్తం జమ కానిపక్షంలో,వారు తమ అక్కౌంట్ ఉన్న బ్యాంకుకు వెళ్లి ఆధార్ నెంబర్ ను ఖాతాకు అనుసంధానించుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12 వేల పైచిలుకు గ్రామాలు, సుమారు 4 వేల మున్సిపల్ వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల పనులు జోరుగా సాగుతున్నాయని, అనేక ప్రాంతాల్లో ప్రతినిత్యం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు.పూర్తి పారదర్శకమైన విధానంతో, అధునాతన టెక్నాలజీని వినియోగించుకుంటూ ప్రతి సోమవారం లబ్దిదారుల ఖాతాలకు నేరుగా డబ్బులు జమ చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా బుధవారం నాటికి రికార్డు స్థాయిలో 17 వేల ఇండ్ల పురోగతికి సంబంధించిన బిల్లుల నిమిత్తం రూ.188.35 కోట్లను లబ్దిదారులకు విడుదల చేసినట్లు తెలిపారు. ఇంతవరక బేస్ మెంటాయి రూ. 1210.76 కోట్లు (1,21,076 ఇండ్లకు), అదేవిధంగా రూఫ్ లెవల్ (గోడలు పూర్తి) రూ.252.64 కోట్లు (25, 264 ఇండ్లకు) రూఫ్ >>2

## వేగవంతంగా మేడారం అభివృద్ధి పనులు



**హైదరాబాద్,సెప్టెంబర్25:**మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు సంబంధించి చేపట్టిన మేడారం అభివృద్ధి పనులపై ప్రభుత్వం వేగం పెంచింది.సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం నాడు అధికారికంగా ప్రణాళికను ఖరారు చేయగా,అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచనలతో సచివాలయం నుంచి మంత్రి సీతక్క,వరంగల్ నుంచి మంత్రి కొండా సురేఖ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.సమావేశానికి దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామ య్యార్,ఆర్ అండ్ బీఈఎన్సీ తీనివిది మోహన్ నాయక్, పంచాయతీ రాజ్ ఈఎన్సీ ఎన్.ఆశోక్,దేవాదాయ ఇంజనీరింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు.సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ,మేడారం అభివృద్ధి ప్రణాళిక సీఎం రేవంత్ రెడ్డి ఖరారు చేయడంతో కౌంట్ డౌన్ ప్రారంభమైంది.ఇది ఒక మహా ఘట్టం. ఈ చరిత్రాత్మక పనిలో మీరు అందరూ భాగమవుతున్నారు.ఈ కృషి శాశ్వతంగా నిలుస్తుంద్థి అని పేర్కొన్నారు.మేడారం కీర్తి వెయ్యేళ్లు నిలిచేలా అభివృద్ధి పనులు ఉండాలని భక్తులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని అని మంత్రులు స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యాల కోసం మోలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులు ఆదేశించారు. అలాగే మేడారం అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించి వర్కింగ్ డ్రాయింగ్స్,స్ట్రక్చరల్ డిజైన్స్ను అత్యంత వేగంగా పూర్తి చేయాలని,తదనుగుణంగా పనుల అంచనాలను సిద్ధం చేసి టెండర్లు తక్షణమే పిలవాలని మంత్రులు ఆదేశించారు.

## త్వరలో 494 గెస్ట్ లెక్చరర్ల నియామకం - ఇంటర్ బోర్డు



**హైదరాబాద్,సెప్టెంబర్25:**తెలంగాణలో ఇంటర్ కాలేజీల్లో బోధన నాణ్యతను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా 494 మంది గెస్టు లెక్చరర్ల నియామకానికి సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ప్రకటించారు. త్వరలోనే నియామక ప్రక్రియను పూర్తి చేసి, ఈ విద్యా సంవత్సరంలోనే వారిని కాలేజీల్లో నియమించనున్నట్లు తెలిపారు. దీని వలన విద్యార్థులకు అవసరమైన అధ్యాపక బలం అందుబాటులోకి రానుంది.ఇంటర్ ప్రాక్టికల్స్ లో మార్పులు లేవు ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల్లో జంబ్లింగ్ విధానం అమలు చేయబోమని బోర్డు స్పష్టం చేసింది. విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అనవసర ఆందోళన చెందవద్దని అధికారులు పేర్కొన్నారు.పరీక్షలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎలాంటి కొత్త ప్రయోగాలు చేయకుండా పాత విధానాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు.సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాక్టికల్ పరీక్షలు నిష్పాక్షికంగా,పారదర్శకంగా జరగేందుకు ప్రభుత్వ కాలేజీలతో పాటు ప్రైవేట్ కాలేజీల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రాన్ని పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించనున్నట్లు చెప్పారు.విద్యార్థుల ప్రతిభను కచ్చితంగా అంచనా వేయడమే తమ లక్ష్యమని బోర్డు సెక్రటరీ పేర్కొన్నారు.ఈ చర్యలతో పరీక్షల విశ్వసనీయత మరింతగా పెరగనుంది.

## తిరుమల క్షేత్రంలో తొలిపూజ ఆది వరాహునికే




**తిరుమల,సెప్టెంబర్25:** తిరుమల దివ్యక్షేత్రంలో భక్తులు తొలి దర్శనం,తొలిపూజ,తొలి నైవేద్యం ఆదివరాహస్వామికే సమర్పిస్తారని నియమంతో శ్రీవేంకటేశ్వరస్వామి ఒప్పందం దానపత్రం రాసిచ్చాడు. వరాహస్వామిని తొలుత దర్శిస్తేనే శ్రీవేంకటేశ్వరుడు సంతోషిస్తాడు.క్షేత్ర సాంప్రదాయం ప్రకారం శ్రీవరాహస్వామిని దర్శించుకున్న తరువాతనే శ్రీనివాసుని దర్శించుకోవడం సంప్రదాయం.ఒక్కోకొండకు ఒక్కో ప్రత్యేకత శ్రీమహావిష్ణువు వైకుంఠం వదలి కలియుగంలో వేంకటాచలం పై శ్రీవేంకటేశ్వరుని గా ఆవిర్భవించిన సమయం లో శేషాచలం కొండల్లోని సప్తగిరులపై తన నివాసముంటే అన్నింటా శుభకరమని భావించాడు. తిరుమల గిరులు ఏడు కొండలకు ప్రతీతి.ఈకొండలకు గరుడపురాణంలో ఒక్కోకొండకు ఒక్కో ప్రత్యేకత ఉంది.అలిపిరి నుంచి కాలినడకన తిరుమలకు చేరుకునే భక్తులు ఎంతో పవిత్రంగా,భక్తిభావంతో కొండలెక్కివస్తారు.వృషాద్రి,వృషభాద్రి,గరుడాద్రి, అంజనాద్రి, శేషాద్రి,వేంకటాద్రి,నారయణాద్రి. ఏడు చక్రాలుదాటితే ఆనందాను భూతి కలుగుతుంది. శక్తిస్థానాలుగా ఉన్న ఏడుకొండలు ఎక్కడం కూడా ఒకరహస్యం శ్రీమహావిష్ణువు కొలువుండే వైకుంఠానికి ఏవిధంగా జయవిజయులు కాపలాగా ఉంటారో అలాగే కలియుగవైకుంఠం తిరుమలలో ఆనందనిలయంలోబంగారువాకిలికి దక్షిణాన జయుడు,ఉత్తరాన విజయుడు శంఖుచక్ర గధాదారులై సాక్షాత్తు విష్ణుమూర్తి ప్రతిరూపంలా దర్శన మిస్తుంటారు. వీరినిచండ ప్రచండులు"అని కూడా వ్యవహరిస్తారు.పది అడుగుల ఎత్తుతో గంభీరంగా ఉండే ఈ పంచ లోహ విగ్రహాలు తర్జనితో భక్తులను ఎల్లవేళలా హెచ్చరి స్తుంటాయి.స్వామివారి పుష్కరిణిలో పవిత్రస్నాన మాచరించి,శుచిగా ఆలయంలోనికి ప్రశించి ఆలయ నిబంధనలు చేసుకోవాలి.

## దేశంలోనే తొలి ఏఐ ఇంటిగ్రేటేడ్కమాండ్ కంట్రోల్ సెంటర్



**తిరుమల,సెప్టెంబర్25:**టిటిడి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ లక్షమందివరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు. వేలాదిమంది భక్తులసమస్యలకు చెకె పెట్టేందుకు కృత్రిమమేధస్సు (ఏఐ)ను వినియోగించుకోవాలని చైర్మన్ బిఆర్ నాయుడు కార్యాచరణలోకి తీసుకువచ్చారు. ఎన్ఆర్ఎల దాతృత్వంతో దేశంలోనే తొలిసారిగా తిరుమలలో ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాంట్ కంట్రోల్ సెంటర్(ఐసిసిసి)ను టిటిడిఅందుబాటులోకి తీసుకువస్తోంది.వైకుంఠం క్యూకాంప్లెక్స్ 1లోని 25వ నంబర్ కంపార్టుమెంట్లో ఈవ్యవస్థను ఏర్పాటుచేశారు. దీనిద్వారా భక్తుల రద్దీ నియంత్రణ, వసతి, భద్రత పెంపొందించడం వంటి చర్యలు చేపట్టనుంది. ఈ కేంద్రాన్ని సిఎం నేడు(గురువారం) ఉదయం చంద్రబాబునాయుడు ప్రారంభించనున్నారు.ఏఐ ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ అందుబాటులోకి వస్తే పెద్ద డిజిటల్ స్క్రీన్,అన్ని విభాగాలకు చెందిన సిసి పుటేజీలు కనిపిస్తాయి.కొత్తగా అమర్చిన సిసికెమెరాలతో వీటిని 25 మందికి పైగా సాంకేతిక సిబ్బంది పర్యవేక్షిస్తూ అధికారులకు వాస్తవ పరిస్థితులను తెలియజేస్తారు. ప్రస్తుతం ఉన్నవాటితోబాటు కొత్తగా అమర్చిన సిసికెమెరాలతో అలిపిరి వద్ద నుండే భక్తుల రద్దీని ఏఐ అంచనా వేస్తుంది.క్యూలైన్లలో ఎంతమంది భక్తులు ఉన్నారు,ఎంత సమయం వారు నిరీక్షిస్తున్నారు,సర్వదర్శనం పరిస్థితి తదితర అంశాలను ఏఐ ట్రాక్చేస్తుంది.ముఖగుర్తింపు పరికరంద్వారా భక్తులను గుర్తిస్తుంది. చోరీలు, ఇతర అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా కనిపెడుతుంది.తప్పిపోయిన వాళ్ళు ఎక్కడఉన్నా గుర్తించి సమాచారం >>2

## మద్యం కుంభకోణంలో మాజీ సీఎం కుమారుడు అరెస్ట్





**ఛత్తీస్‌గఢ్,సెప్టెంబర్25:** ఛత్తీస్‌గఢ్ మద్యం కుంభకోణం కేసు మరోసారి సంచలనం రేపింది.మాజీ ముఖ్యమంత్రి,కాంగ్రెస్ సీనియర్ నేత భూపేశ్ బగేల్ కుమారుడు చైతన్యబగేల్‌ను అవినీతి నిరోధక శాఖ అరెస్టు చేసింది.ఈ కేసు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో వేడెక్కిన చర్చలకు దారి తీస్తోంది.ఇదే కేసులో చైతన్యను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జూలై 18 న అదుపులోకి తీసుకుంది. అప్పటి నుంచి ఆయన న్యాయస్థాన ఆదేశాల మేరకు జ్యుడీషియల్ కస్టడీలోనే ఉన్నారు.తాజాగా ఏసీబీ కోర్టు నుంచి ప్రొడక్షన్ వారెంట్ పొందింది.దాంతో చైతన్యను తమ కస్టడీలోకి తీసుకుంది.ఆయనతో పాటు మరో నిందితుడు దీపెన్‌చావ్డాను కూడాఅరెస్టు చేసిఅక్టోబర్6 వరకు కస్టడీకి అప్పగించింది.రూ. 2,500 కోట్ల విలువైన కుంభకోణం ఈ కేసు సాధారణ అవినీతి వ్యవహారం కాదని దర్యాప్తుఅధికారులు స్పష్టంచేస్తున్నారు.మొత్తం వ్యవహారం రూ.2,500కోట్లకు పైగా విలువైనదని అంచనా.అవినీతి, క్రిమినల్ కోణాలను లోతుగా పరిశీలిస్తూ ఏసీబీ మరియు ఈడబ్ల్యూ సంయుక్తంగా దర్యాప్తు కొనసాగిస్తున్నాయి.ఈడీ ఇప్పటికే చైతన్య బగేల్‌పై కీలక ఆరోపణలు చేసింది.ఆయన రూ. 1000 కోట్ల విలువైన మద్యం సిండికేట్‌ను నడిపారని పేర్కొంది.ఈ సిండికేట్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మద్యం సరఫరా,లావాదేవీలు జరిపారని దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి.సిండికేట్‌కి సహకరించిన వ్యక్తులు సిండికేట్ కార్యకలాపాలకు కొన్ని ప్రభావవంతమైన వ్యక్తులు సహకరించారని దర్యాప్తులో తేలింది.అందులో అప్పటి ఐఏఎస్ అధికారి అనిల్, >>2

## తెలుగు తల్లి ఫ్లైఓవర్ పేరు మార్పు!

**హైదరాబాద్,సెప్టెంబర్25:**హైదరాబాద్ నగరంలో చారిత్రక ప్రాధాన్యం కలిగిన తెలుగుతల్లి ఫ్లై ఓవర్ కి,ఇకపై తెలంగాణ తల్లి ఫ్లైఓవర్" అనే పేరు అమలులోకి రానుంది.ఈ నిర్ణయం జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో తీసుకోబడింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో ప్రాంతీయ స్ఫూర్తిని ప్రతిబింబించేలా,రాష్ట్ర తల్లిని గౌరవించేందుకు ఈ మార్పు చేపట్టారు.స్థానిక గుర్తింపును బలపరిచే దిశగా ఈ నిర్ణయం ఒక ప్రతీకాత్మక అడుగుగా భావిస్తున్నారు.ఫ్లైఓవర్‌కిఆర్చ్ నిర్మాణం ఈ సమావేశంలో భాగంగా, ఫ్లైఓవర్ ఇరువైపులా ఆర్చ్ నిర్మించేందుకు కూడా ఆమోదం లభించింది. ఆర్చ్‌ల రూపకల్పన తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఉండేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇది కేవలంరహదారి సదుపాయం కాకుండా,నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చే ప్రాజెక్టుగా నిలుస్తుందని భావిస్తున్నారు.ఫ్లైఓవర్ కొత్త రూపంలో తెలంగాణ గర్వాన్ని ప్రతిబింబించేలా తీర్చిదిద్దనున్నారు.ఫ్లైఓవర్ చరిత్ర మరియు ప్రాముఖ్యత తెలుగు తల్లి ఫ్లైఓవర్ నిర్మాణం 1997లో ప్రారంభమై, 2005లో పూర్తి చేసి



ప్రజల వినియోగానికి అందించారు.సెక్రటేరియట్ నుండి ట్యాంక్‌బండ్ వరకు నగరరవాణా ఒత్తిడిని తగ్గించడంలో ఇది కీలకపాత్రపోషించింది.ఇప్పుడు తెలంగాణ తల్లి ఫ్లైఓవర్" పేరుతో ఈ వంతెన కొత్తగుర్తింపును సొంతంచేసుకోనుంది.ఈ మార్పు ద్వారా రాష్ట్ర ఆత్మగౌరవం, సాంస్కృతిక ప్రతీకను నిలుపుకోవడమే కాకుండా,హైదరాబాద్ నగర చరిత్రలో ఒకకొత్త అధ్యాయానికి నాంది పలికింది.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ.1618 కోట్లు చెల్లింపు

>> క్యాస్టెడ్ (శ్లాబ్ పూర్తి): రూ.155.44 కోట్లు (7,772 ఇండ్లకు) ఈ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలకు ఆధార్ నెంబరు ఆధారంగా నేరుగా నిధులు జమ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మద్యం కుంభకోణంలో మాజీ సీఎం కుమారుడు అరెస్ట్

>> వ్యాపారవేత్త అన్వర్ ఢేబర్ పేర్లు కూడా ఉన్నాయి.వీరి సహకారంతో మద్యం సిండికేట్ నడిచిందని ఆరోపణలు ఉన్నాయి.2019 నుంచి 2022 మధ్య భూపేశ్ బగేల్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఈ కుంభకోణం జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో ఈ కేసు కాంగ్రెస్ పార్టీకి కూడా రాజకీయంగా తలనొప్పి కలిగిస్తోంది. ప్రతిపక్షం ఇప్పటికే ఈ వ్యవహారాన్ని పెద్దఎత్తున ప్రచారం చేస్తోంది.ముందున్న దర్యాప్తు ప్రస్తుతం చైతన్య బగేల్ ఏసీబీ కస్టడీలో ఉన్నారు. ఆయనను విచారించడం ద్వారా మరిన్ని వివరాలు బయటపడే అవకాశముంది. ఈ కేసు రాష్ట్ర రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## పీఎఫ్ ఖాతాదారులకు త్వరలో ఏటీఎం విత్‌డ్రా సౌకర్యం




**న్యూఢిల్లీ, సెప్టెంబర్25:** కోట్లాది మంది ఉద్యోగుల భవిష్యనిధి (ఈపీఎఫ్ఓ) చందాదారులకు శుభ వార్త.అత్యవసర సమయాల్లోపీఎఫ్ ఖాతా నుంచి డబ్బులు తీసుకునే ప్రక్రియను మరింత సులభ తరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. బ్యాంకుఖాతా నుంచి డబ్బులు తీసుకున్నట్లే, ఇకపై ఏటీఎంల ద్వారా నేరుగా పీఎఫ్ నగదును విత్‌డ్రా చేసుకునే సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురానుంది.ఈకొత్త విధానం2026 జనవరి నుంచి అమల్లోకివచ్చేఅవకాశం ఉంది.అక్టోబర్‌లో తుదినిర్ణయం, కారణాలు ఈ ప్రతిపాదనపై తుది నిర్ణయం తీసుకునేందుకు ఉద్యోగుల భవిష్య నిధి సంస్థకు చెందిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు (సీబీటీ)అక్టోబర్ రెండో వారంలో సమావేశం కానున్నారు.ఈసమావేశంలో ఆమోదం లభించిన వెంటనే,కొత్త సేవలను ప్రారంభించేందుకు మార్గం సుగమం అవుతుంది.వాస్తవానికి ఈ సదుపాయాన్ని ఈ ఏడాది జూన్‌లోనే తీసుకురావాలని కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ తొలుత భావించింది.అయితే,నగదు ఉపసంహారణపై పరిమితి విధించకపోతే,భవిష్య నిధి అసలు లక్ష్యం దెబ్బతింటుందనే ఆందోళనలతో ఈ నిర్ణయాన్ని తాత్కాలికంగా వాయిదావేశారు.అక్టోబర్ సమావేశంలో విత్‌డ్రా లిమిట్‌పై ప్రధానంగా చర్చ జరగనుంది.కొత్త కార్డు,ప్రయోజనాలు ఈ సేవలు అందుబాటులోకి వస్తే,ఈపీఎఫ్ఓ తన చందాదారులకు ఏటీఎం డెబిట్‌కార్డు తరహాలోనే ఒక ప్రత్యేక కార్డును జారీ చేస్తుంది.ఈ కార్డు ఉపయోగించి చందాదారులు ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేకుండా నేరుగా ఏటీఎం కేంద్రానికి వెళ్లి డబ్బులు తీసుకోవచ్చు. ప్రస్తుతం ఈపీఎఫ్ ఓలో7.8 కోట్ల మంది ఖాతా దారులు ఉన్నారు.వారికి అత్యవసర ఆర్థిక పరిస్థితుల్లో ఇది ఎంతగానో ఉపకరిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సేవలను అమలు చేయడానికి బ్యాంకులు,రిజర్వ్ బ్యాంక్ఆఫ్ ఇండియాతో కార్మిక మంత్రిత్వశాఖ ఇప్పటికే చర్చలుజరిపింది.

## షోరూమ్ ధర కంటే తక్కువ ధరలో



**న్యూఢిల్లీ, సెప్టెంబర్25:** రాయల్ ఎన్‌ఫీల్డ్ తన మోటార్‌సైకిళ్లను ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులోకి తెచ్చింది.ఈ భాగస్వామ్యాన్ని మాతృ సంస్థ ఐషర్ మోటార్స్ లిమిటెడ్ ప్రకటించింది.బిగ్ బిలియన్ డేస్ సేల్‌కు ముందు ఈ ప్రకటన చేయడం ప్రత్యేకంగా చెప్పవచ్చు. సెప్టెంబర్ 22 నుండి రాయల్ ఎన్‌ఫీల్డ్ 350 సిసి మోడల్ శ్రేణి బైకులు ఫ్లిప్‌కార్ట్ వెబ్‌సైట్‌లో విక్రయానికి అందుబాటులో ఉంటాయి.ఈ భాగస్వామ్యంతో వినియోగదారులు బైకులను ప్రత్యేక ధరల్లో,సులభమైన ఆన్‌లైన్ చెల్లింపుతో కొనుగోలు చేయవచ్చు.తగ్గింపులు కూడా అమల్లోకి రావడం వల్ల ఖరీదు మరింత ఆకర్షణీయంగా ఉంటుంది.రాయల్ ఎన్‌ఫీల్డ్ ఈ సౌకర్యాన్ని బుల్లెట్ 350,క్లాసిక్ 350,హంటర్ 350, గోవాన్ క్లాసిక్ 350,కొత్త మీటియోర్ 350 మోడళ్లకు అందిస్తోంది. మొదటగా ఈ మోడళ్లు బెంగళూరు,గురుగ్రామ్,కోల్‌కతా,లక్నో,ముంబై నగరాల్లో లభిస్తాయి.భవిష్యత్తులో మరిన్ని నగరాల్లో విస్తరించనున్నారు,తద్వారా ఎక్కువ మంది వినియోగదారులు ఆన్‌లైన్ కొనుగోలు సౌకర్యాన్ని పొందగలరు.రాయల్ ఎన్‌ఫీల్డ్ బి.గోవిందరాజన్ మాట్లాడుతూ,మా లక్ష్యం ఎల్లప్పుడూ ఎక్కువ మంది రైడర్లకు మంచి మోటార్‌సైక్లింగ్ అనుభవాన్ని అందించడం.ఫ్లిప్‌కార్ట్ భాగస్వామ్యం ద్వారా, డిజిటల్‌ఫస్ట్ కస్టమర్లు తమప్రాంతంలోనే అవసరమైన మోడళ్లనుసులభంగా వెతుకుతూ ఆర్డర్ చేయగలుగుతారు.ఈ విధానం వినియోగదారులకు సులభమైన,అనుకూల మార్గాన్ని అందిస్తుంది" అని అన్నారు.కస్టమర్లు ఆన్‌లైన్ ద్వారా ఆర్డర్ చేసినా,అధీకృత డీలర్లు వారి బైకును భవిష్యత్తులో వ్యక్తిగత సర్వీసుతో అందిస్తారు.ఈ భాగస్వామ్యం రాయల్ ఎన్‌ఫీల్డ్‌కు కొత్త ఆన్‌లైన్ మార్కెట్‌లో ప్రవేశం మాత్రమే కాక,వినియోగదారులకు సౌకర్యవంతమైన డిజిటల్ అనుభవం కూడా ఇస్తుంది.డిస్క్లెయిమర్:ఈ కథనం సమాచారం,విద్యా ప్రయోజనాల కోసం మాత్రమే.ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సలహా తీసుకోండి.

## ఏపీకి కొత్త అసెంబ్లీ భవనం




**విజయవాడ, సెప్టెంబర్25:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మాణ పనులు తిరిగి ఊపందుకుంటున్నాయి.ఇందులో భాగంగా,శాసనసభ ప్రాంగణంలో రూ.3.55 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని స్పీకర్ అయ్యన్న పాత్రుడు,మంత్రులు పొంగూరు నారాయణ,పయ్యావుల కేశవ్,ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ప్రారంభించారు. త్వరలోనే రాష్ట్రానికి శాశ్వత,పూర్తిస్థాయి అసెంబ్లీ భవన నిర్మాణాన్ని కూడా ప్రారంభిస్తామని ఈ సందర్భంగా నేతలు ప్రకటించారు.కొత్త భవనం వివరాలు,మంత్రి నారాయణ ప్రశంసలుఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ, నూతన భవనాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని,దీని మొదటి అంతస్తును విప్‌లకు కేటాయించామని తెలిపారు.త్వరలోనే ఇక్కడ మీడియా పాయింట్‌ను కూడా ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు.ఈ భవన నిర్మాణ పనులు వేగంగా పూర్తి కావడానికి మంత్రి నారాయణ ఎంతో కృషి చేశారని ప్రశంసించారు.మంత్రి నారాయణమాట్లాడుతూ, ఈ భవనాన్ని మొదట రూ.5 కోట్ల అంచనాలతో ప్రారంభించినప్పటికీ, కేవలం రూ.3.50 కోట్లతోనే పూర్తి చేశామని వెల్లడించారు.గత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే నిర్మాణం ఆలస్యమైందని ఆయన తెలిపారు.శాశ్వత అసెంబ్లీ భవనం నిర్మాణం త్వరలో కొత్త అసెంబ్లీ ప్రధాన భవనం నిర్మాణం చేపడతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.దీనికి సంబంధించిన డిజైన్లు ఇప్పటికే పూర్తయ్యాయని,వాటిని త్వరలో ప్రజల ముందు ఉంచుతామని ఆయన చెప్పారు. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ,శాసనసభ అవసరాలకు అనుగుణంగా చేపట్టే నిర్మాణాలకు నిధుల కొరత లేదని పేర్కొన్నారు.

# ముడి చమురును ఎక్కడ నుంచైనా కొనండి.. రష్యా నుంచి తప్ప




**వాషింగ్టన్, సెప్టెంబర్25:** భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నదని అమెరికా భారత్ పై పలు ఆంక్షలకు ప్రయత్నిస్తున్నది.అంతేకాక లేనిపోని నిందల్ని మోపుతున్నది.ఏవిధంగానైనా భారత్ తమకు లోబడి ఉండాలని అమెరికా చేస్తున్న ప్రయత్నంలో భాగంగా అమెరికా ఇంధన శాఖ మరో హితబోధను చేస్తున్నారు.ఆయన ఏం అంటున్నారు అంటే..కేవలం రష్యా నుంచి తప్ప ఏ దేశం నుంచైనా భారత్ ముడి చమురును కొనవచ్చని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్ట్ తెలిపారు.తమకు ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపాలనే ఉద్దేశం ఉందే తప్ప,భారత్ ను శిక్షి ంచాలని భావించడం లేదని ఆయన స్పష్టం చేశారు. అమెరికాలోనిన్యూయార్క్ ఉన్న ఫారిన్ ప్రెస్ సెంటర్ లో విలేకరుల సమావేశంలో క్రిస్ట్ మాట్లాడారు.రష్యా నుంచి భారత్ ఇంకా ముడి చమురును కొంటూనే ఉంది కదా?అని విలేకరులు ప్రశ్నించగా ఆయన ధైవిధంగా బదులిచ్చారు.భారత్ కు అవసరమే లేదు.ప్రపంచంలో చాలా దేశాలు చమురును ఎగుమతి చేస్తున్నాయని,రష్యా నుంచి భారత్ చమురును కొనాల్సిన అవసరమే లేదన్నారు.చౌకగా ఉందని,బెచుతూ,రష్యా నుంచి పెద్ద ఎత్తున చమురును భారత్ కొనడం సరికాదని క్రిస్ పేర్కొన్నారు.ప్రతీకారం ఉక్రెయిన్ లో వేలాదిమందిని చంపుతూ,రాక్షసుడిలా వ్యవహరిస్తున్న రష్యాకు భారత్ డబ్బులను ఇస్తోందని ఆయన మండిపడ్డారు.ఏదేశమూ కొనడంలేదు కాబట్టే,రష్యారాయితీ పై చమురును, భారత్కు అమ్ముతోందన్నారు.13మంది ఉగ్రవాదులను హతమార్చిన పాక్ చైనా,భారత్,తుర్కియేలకు రష్యా చమురు ఉక్రెయిన్ పై రష్యా దండయాత్ర చాలాపాశవికమైంది. అదిముగియాలని మనమంతాకోరుకుంటున్నాం.ఇంతకీ ఆంక్షల బారినపడిన రష్యా చమురు ఆయిల్ ఎక్కడికి పోతోంది.అంటే,అది చైనా,భారత్,తుర్కియే (టర్కీ)లకు చేరుతోంది.ఆ దేశాల నుంచి రష్యాకు నిధులు అందుతున్నాయి.

# రేపట్నుంచి కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తులు



**హైదరాబాద్, సెప్టెంబర్25:** తెలంగాణ రాష్ట్రంలో కొత్త మద్యం దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులను రేపటి నుంచి స్వీకరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ,మద్యం దుకాణాల కేటాయింపు మరియు షెడ్యూల్‌కు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేసింది. కొత్తగా దరఖాస్తు చేసుకుని దుకాణాలు పొందిన వారికి రెండేళ్ల కాలపరిమితితో లైసెన్సులను జారీ చేయనున్నారు.ఈ లైసెన్సులు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు చెల్లుబాటు అవుతాయి.దరఖాస్తు ప్రక్రియ, రిజర్వేషన్లు కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుమును రూ.3 లక్షలుగా నిర్ణయించారు.ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం నేరాలకు పాల్పడి శిక్ష పడినవారు మద్యం దుకాణాలు పొందడానికి అనర్హులు.రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం దుకాణాల్లో గౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం,ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి. ఈ రిజర్వేషన్లు కేటాయించిన దుకాణాల ఎంపికను జిల్లా కలెక్టర్లు ఈ నెల 25న డ్రా పద్ధతిలో నిర్వహిస్తారు.షెడ్యూల్,చెల్లింపులు ఈ నెల 26 నుంచి అక్టోబర్ 18 వరకు కొత్త దుకాణాల లైసెన్స్‌ల కోసం దరఖాస్తులను స్వీకరిస్తారు.అక్టోబర్ 23న కొత్త దుకాణాల కేటాయింపునకు సంబంధించిన డ్రా ప్రక్రియ జరుగుతుంది.డ్రాలో దుకాణాలు పొందిన వారు మొదటి దఫా చెల్లింపును అక్టోబర్ 23 నుంచి 24 మధ్య చేయాలి.మొత్తం లైసెన్స్ ఫీజును ఆరు విడతలుగా చెల్లించే అవకాశం కల్పించారు.గతంలో దరఖాస్తు రుసుము రూ.2 లక్షలుగా ఉండగా,ఈసారి దానిని రూ.3లక్షలకు పెంచారు.

# వైద్యుల, రోగులకు వారధులు ఫార్మసిస్టులే



**హైదరాబాద్, సెప్టెంబర్25:** ఆరోగ్యంపై ప్రతి వారికీ శ్రద్ధ ఉండడం సహజం. ఆరోగ్యం కోసం ప్రపంచంలోని ప్రతిఒక్కరూ నానాపాట్లు పడుతుంటారు. చికిత్స కన్నా,నివారణేనయమని,ఇప్పుడిప్పుడే చాలాజాగ్రత్తలుతీసుకుంటున్నారు. ఏ చిన్నపాటి రోగంవచ్చినా,వెంటనే మందులు తీసుకుంటున్నారు. ఆరోగ్య మెరుగుదలలో మందులు ప్రధానపాత్ర పోషిస్తున్నాయి. ఇంతకూ మందులను ఎవరు మెరుగుపరుస్తారో,ఎవరు తయారు చేస్తారో తెలుసా ఫార్మాసిస్టులు. వైద్య బృందంలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యత ఎంతో ఉంది. చికిత్స, ఉత్పత్తులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా రోగులకు ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ఔషధ నిపుణుల ప్రాథమిక లక్ష్యం. అందువల్ల, ఫార్మసిస్ట్ ప్రాముఖ్యత,పాత్ర గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్స వాన్ని జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఫార్మాసిస్టులు మానవాళి ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఎలాంటి పాత్ర పోషిస్తారో, వైద్య ప్రపంచంలో ఫార్మాసిస్టుల పాత్ర ఏమిటో తెలుసుకోవాల్సిన అవసరం అనివార్యం గా ఉంది. వాస్తవానికి ఫార్మాసిస్టు రెండో వైద్యుడిగా పరిగణించబడతాడు. రోగులకు కావాల్సిన మందులను, ఏ రోగికి ఎంత మోతాదులో కావాలో నిర్ధారిస్తాడు. అంతేకాదు వాటి వల్ల ప్రయోజనాలు కలిగేలా చేస్తాడు. దుష్ప్రభావాలు కలగకుండా మార్గనిర్దేశాలు చేస్తాడు. క్లినికల్ ఫలితాలను మెరుగుపరచడానికి మందులు వాడే పద్ధతిని, సురక్షితమైన వాడకాన్ని కూడా ప్రోత్సహిస్తాడు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరోగికీ అందరికీ సురక్షితమైన, సమర్థవంతమైన మందులు అందించేందుకు అనుక్షణం ఫార్మాసిస్టులు కృషిసల్పుతారు. ఔషధాల వాడకాన్ని మెరుగుపరచి, రోగుల భద్రతను నిర్ధారించే, పరిరక్షించేందుకు ఫార్మాసిస్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారు. ప్రజల ఆరోగ్య భద్రత రీత్యా మెడిసిన్స్‌లోని లోపాలను తగ్గించేందుకు ఫార్మాసిస్టులు ఎక్కువగా కృషి చేస్తారు. ఫార్మాసిస్టులు వారి విస్తృత జ్ఞానం, నైపుణ్యాన్ని ప్రజల ఆరోగ్యాల కోసం ఉపయోగిస్తారు. ఏ ఒక్క రోగికి హాని కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందనే విషయాన్ని అనుక్షణం గుర్తుంచుకుని, పనిచేస్తారు. వారు తయారు చేసిన మెడిసిన్స్ నుండి ఉత్తమ ఫలితం వచ్చేలా కృషి చేస్తారు. చాలా మంది వారి పని, తాము సూచించిన మందులను అప్పగించడమే అనుకుంటారు. కానీ జ్ఞానం, అనుభవపరంగా వారు డాక్టర్ కంటే ఏమాత్రం తక్కువ కాదు. ఫార్మాసిస్టులకు మెడిసిన్స్, వాటి దుష్ప్రభావాల గురించి సంపూర్ణ అవగాహన ఉంటుంది.ప్రధానంగా వైద్యుల వద్దకు వెళ్లలేని, వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు, ఔషధాలను అందించడంలోనూ వారు ఎక్కువ బాధ్యత వహిస్తారు. కాని ఔషధ పంపిణీకి మించి ఫార్మాసిస్టు పాత్ర విస్తరిస్తుందని మనం తెలుసుకోవాలి. రోగులకు హాని లేదా మరణానికి మరో ప్రధాన కారణం ఔషధ లోపం అని కొన్ని అధ్యయనాలు చెపుతున్నాయి. లోపం తరచుగా శాశ్వత అవ యవ నష్టం, పక్షవాతం లేదా మరణానికి దారి తీస్తుంది. ఔషధ లోపం, వాటిని నివారించడంలో ఫార్మాసిస్టుల వల్ల కలిగే పరిణామాలను చూసిన ఈరోజును ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటి కల్ ఫెడరేషన్ 2009 ఇస్తాంబుల్ (టర్కీ)లో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఫార్మసీఅండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్లో గుర్తించింది. కానీ అంతకుముందే 1912 సంవ త్సరంలోనే సెప్టెంబర్ 25న ఫార్మాసిస్టు డే జరుపుకోవ డానికి ఎంపిక చేయబడింది. అప్పటి నుండి ఫార్మాస్యూటి కల్ ఫెడరేషన్ ప్రారంభించబడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ వ్యాప్తంగా కనీసం 2.6 మిలియన్ ఫార్మసిస్టులు ఇతర ఫార్మా స్యూటికల్ సిబ్బంది ఉన్నట్లు అంచనా వేసింది. ఆరోగ్యకరమైన జీవనానికి సలహాఇవ్వడం, వ్యాధిని నివారించడానికి టీకాలు వేయడం మందులు సరిగ్గా తీసుకునేలా చూడడం, తద్వారా వ్యాధులను చక్కగా నయం చేయడం, జీవిత నాణ్యతను మెరుగుపరచడం, సురక్షితమైన, సమర్థవంతమైన మందులు, వ్యాక్సిన్లను అభివృద్ధి చేయడంద్వారా ఔషధ శాస్త్రవేత్తలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేస్తున్న సేవలు అమోఘం. ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవం అంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అందరూ ఫార్మాసిస్టుల సేవలను గుర్తించి, ఔషధ తయారీ నుండి, కావలసినవారికి పంపిణీ, మందు లు వాడే విధానం వరకు, అసమాన సేవలు అందిస్తున్నవారి ప్రతిభావంతమైన పాత్రకు సముచిత గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలి.

# వేల కోట్ల సంపద విరాళంగా ప్రకటించిన ఒరాకిల్ సహ వ్యవస్థాపకుడు



**వాషింగ్టన్, సెప్టెంబర్25:** ఒరాకిల్ సహ వ్యవస్థాపకుడు,టెక్ రంగంలో అగ్రగామి పెట్టుబడిదారుడిగా పేరుపొందిన లారీ ఎల్లిసన్ మళ్లీ వార్తల్లో నిలిచారు.ఎలన్ మస్క్ తర్వాత ప్రపంచంలో రెండవ అత్యంత సంపన్నుడిగా గుర్తింపు పొందిన ఆయన, తన సంపదలో పెద్ద భాగాన్ని విరాళంగా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.ఇది కేవలం ఆర్థిక పరిమితి దాటి, ప్రపంచ సమస్యలను పరిష్కరించే దిశలో ఒక మహత్తర నిర్ణయం అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం లారీ ఎల్లిసన్ నికర సంపద సుమారు 373 బిలియన్ డాలర్లుగా ఉంది. ఆయన ఒరాకిల్‌లో 41 శాతం వాటా కలిగి ఉండటమే కాకుండా, టెస్లా వంటి ఆధునిక సాంకేతిక సంస్థల్లోనూ పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టారు.బూమ్ కారణంగా ఒరాకిల్ స్టాక్‌లో పెరుగుదల కారణంగా ఇటీవలి నెలల్లో అతని సంపద వేగంగా పెరిగింది.ఎల్లిసన్ తన ప్రతిజ్ఞ చేశాడు 2010లో గివింగ్ ప్లెడ్జ్‌లో భాగంగా ఎల్లిసన్ తన ప్రతిజ్ఞ చేశాడు, తన సంపదలో 95 శాతం విరాళంగా ఇస్తానని హామీ ఇచ్చాడు.ఆయన దాతృత్వంలో ఎక్కువ భాగం ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని లాభాపేక్షలేని సంస్థ అయిన ఎల్లిసన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్‌టెక్నాలజీ ద్వారా అందిస్తున్నాడు. ఆరోగ్య సంరక్షణ,వాతావరణ మార్పు,ఆహార భద్రత,పరిశోధన వంటి ప్రపంచ సవాళ్లపై పనిచేస్తుంది.సంవత్సరాలుగా ఎల్లిసన్ అనేక ఉన్నత స్థాయి విరాళాలను అందించారు.క్యాన్సర్ పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి అతను దక్షిణ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి 200 మిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చాడు. మూసివేయబడటానికి ముందు వృద్ధాప్యం,లాభాపేక్షతో నడుస్తున్న సంస్థ కొన్ని సవాళ్లను ఎదుర్కొంది వ్యాధి నివారణపై దృష్టి సారించిన ఎల్లిసన్ మెడికల్ ఫౌండేషన్‌కు సుమారు 1 బిలియన్ డాలర్లు విరాళంగా ఇచ్చాడు.కొంతమంది సహచరుల కంటే ఆయన ప్రత్యక్ష విరాళం తక్కువగా ఉన్నప్పటికీ,గివింగ్ ప్లెడ్జ్ ద్వారా ఆయన దీర్ఘకాలిక నిబద్ధతలు మొత్తం బిలియన్ల డాలర్లు. ఎల్లిసన్ తన సంపద అంతా చివరికి తన సొంత ప్రణాళికలు, సమయానికి అనుగుణంగా నిర్వహించబడే దాతృత్వ కార్యక్రమాలకు వెళ్తుందని చెప్పారు.అయితే ఎల్లిసన్ లాభాపేక్షతో నడుస్తున్న సంస్థ కొన్ని సవాళ్లను ఎదుర్కొంది. 2024లో అతను పరిశోధనకు నాయకత్వం వహించడానికి శాస్త్రవేత్త జాన్ బెల్‌ను నియమించుకున్నాడు,మిచిగాన్ విశ్వవిద్యాలయ మాజీ అధ్యక్షురాలు శాంటా ఓనో సహకరించడానికి చేరారు.కేవలం రెండు వారాల తర్వాత, బెల్ రాజీనామా చేసి, ప్రాజెక్ట్‌ను చాలా సవాలుగా అభివర్ణించాడు.

## వణికిపోయిన వెనిజులా

దక్షిణ అమెరికా ఖండంలో వెనిజులా దేశాన్ని భారీ భూకంపం వణికించింది.జూలియా రాష్ట్రంలోని మెనె గ్రాండ్లో 6.2 తీవ్రతతో భూమి కంపించగా,పరిసర ప్రాంతాల్లో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.రిక్టర్ స్కేల్‌పై 6.2 తీవ్రతసాధారణం కాదని నిపుణులు చెబుతున్నారు. దీంతో భూకంపం ప్రభావం సమీపంలోని రాష్ట్రాలకే కాకుండా కొలంబియా సరిహద్దు ప్రాంతాల వరకు విస్తరించింది.ప్రజల్లో భయం-రోడ్లపైకి పరుగులు భూకంపం సంభవించిన క్షణంలోనే నివాసాలు,కార్యాలయాలు వణికిపోవడంతో ప్రజలు భయాందోళనతో రోడ్లపైకి పరుగులు తీశారు.కొద్దిసేపు విద్యుత్ సరఫరా అంతరాయం కలిగినట్లు అక్కడి స్థానికులు తెలిపారు.భవనాల కిటికీలు,గోడలు కదలడంతో ప్రజలు భూకంపం తీవ్రతను స్పష్టంగా అనుభవించారు. రోడ్లపై ఒక్కసారిగా జన సమూహం పెరగడంతో రవాణా వ్యవస్థ కూడా స్తంభించింది.నష్టం పై ఇంకా స్పష్టతలేదుభూకంపం కారణంగా ప్రాణ,ఆస్తి నష్టంపై వెనిజులా ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. నష్టాన్ని అంచనా వేయడానికి సహాయక బృందాలు ప్రభావిత ప్రాంతాలకుచేరుకున్నాయి. కొలంబియాలోని కొన్ని సరిహద్దు రాష్ట్రాల్లో కూడా భూకంప ప్రభావం తక్కువ స్థాయిలో నమోదైనట్లు సమాచారం. నిపుణులు రానున్న గంటల్లో ఆఫ్టర్‌షాక్స్ వచ్చే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.ప్రజలుఅప్రమత్తంగా ఉండాలని స్థానిక అధికారులు సూచించారు.




## 8,875 రైల్వే పోస్టుల నోటిఫికేషన్, అర్హతలు వివరాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్25:** నిరుద్యోగులకు మరో గుడ్‌న్యూస్! 2025 సంవత్సరానికి సంబంధించిన భారీరైల్వే రిక్రూట్‌మెంట్ కోసం రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా నోటిఫికేషన్ విడుదలచేసింది.ఈనోటిఫికేషన్ ద్వారా దేశవ్యాప్తంగా మొత్తం 8,875 రైల్వే పోస్టులు భర్తీ చేయబడ్డాయి. షార్ట్ నోటీస్ ప్రకారం,సెంట్రలైజ్డ్ ఎంప్లాయిమెంట్ నోటిఫికేషన్ త్వరలో పూర్తి వివరాలతో విడుదల అవుతుంది.పోస్టుల వివరాల:గ్రాడ్యుయేట్ స్థాయి:మొత్తం 5,817 పోస్టులు గూడ్స్ రైలు మేనేజర్-3,423 జూనియర్ అకౌంట్స్ అసిస్టెంట్‌కమ్‌టైపిస్ట్-921 స్టేషన్ మాస్టర్-615సీనియర్ క్లర్క్‌కమ్ టైపిస్ట్-638 చీఫ్ కమర్షియల్‌కమ్‌టికెట్ సూపర్‌వైజర్ - 161 మెట్రో రైల్వే ట్రాఫిక్ అసిస్టెంట్-59 అండర్ గ్రాడ్యుయేట్ స్థాయి:మొత్తం 3,058 పోస్టులు కమర్షియల్‌కమ్‌టికెట్ క్లర్క్-2,424 అకౌంట్స్ క్లర్క్‌కమ్‌టైపిస్ట్-394 జూనియర్ క్లర్క్‌కమ్ టైపిస్ట్-163 రైల్స్ క్లర్క్-77ఈ నోటిఫికేషన్‌లో అర్హతలు,వయోపరిమితి,ఎంపికవిధానం,సిలబస్ మరియుజోన్ల వారీగా ఖాళీల వివరాలు త్వరలో అధికారిక నోటిఫికేషన్‌లో వెల్లడిస్తుంది.ఆసక్తిగల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా పూర్తి వివరాలు పరిశీలించవచ్చు.

వార్త
న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి




DOWNLOAD

## ఈ ఏడాది దీపావళి ఎప్పుడు 20నా.. 21నా?



**విజయవాడ,సెప్టెంబర్25:** భారతదేశంలో ప్రతి సంవత్సరం చిన్నారులు, పెద్దలు మధ్య తేడా లేకుండా ఎంతో ఉత్సాహంగా,వైభవంగా జరుపుకునే పండుగ దీపావళి మరికొద్ది రోజుల్లో రానుంది. దీపావళి అనేది లైట్ ఫెస్టివల్ అని కూడా పిలవబడుతుంది. దీపావళి రోజున, సంపద, శ్రేయస్సు,సుఖసంతోషం కోసం లక్ష్మీదేవి,గణేశుడులకు ప్రత్యేక పూజలు చేయడం అనేది ప్రధానాంశం.సంపూర్ణ కుటుంబం ఒకచోటకలిసి దీపాలువెలిగించడం,మిఠాయిలు,ద్వారా ఆనందాన్ని పంచుకోవడం దీపావళి ఉత్సాహానికి ప్రధాన లక్షణాలు.ఈ సంవత్సరం, 2025లో దీపావళి పండుగ అశ్వయుజ బహుళ అమావాస్య రోజున జరుపుకోబడుతుంది. సాధారణంగా దీపావళి అక్టోబర్ లేదా నవంబర్ నెలలో వస్తుంది.ఈ దీపావళి పండగను జరుపుకునే విషయంలో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఈ రోజు 2025 లో దీపావళి పండగ ఎప్పుడు వచ్చింది? ఖచ్చితమైన తేదీ, శుభసమయం, పూజా విధానం, ప్రాముఖ్యత.. గురించి తెలుసుకుందాం.దీపావళి రోజున లక్ష్మీదేవిని ,గణేశుడిని పూజించే ముందు..దృక్ పంచాంగం ప్రకారం ఆశ్వయుజ మాసం అమావాస్య తిథి అక్టోబర్ 20, 2025న తెల్లవారుజామున 3:44 గంటలకు ప్రారంభమై.. అక్టోబర్ 21, 2025న ఉదయం 5:54 గంటలకు ముగుస్తుంది. కనుక 2025 దీపావళి పండుగ అక్టోబర్ 20 సోమవారం నాడు జరుపుకోవాల్సి ఉంటుంది.ఇంటి మొత్తాన్ని శుభ్రం చేసి ప్రవేశ ద్వారం వద్ద ముగ్గు వేయాలి. ప్రధాన ద్వారానికి ఇరువైపులా దీపాలు వెలిగించండి. పూజా స్థలంలో ఎర్రటి వస్త్రంతో వేసి ఆ పీటం మీద లక్ష్మీదేవి, గణేశుడు, కుబేరుడి విగ్రహాలను ప్రతిష్ఠించండి. ఒక నీరు ఆచమనం చేసి పూజ ప్రారంభించాలి. పూజ ప్రారంభించాలి. తరువాత ముందుగా గణేశుడిని పూజించాలి.ఆయనకు స్నానం చేయించి,బట్టలు,చందనం పేస్ట్,పువ్వులు,దర్భ గడ్డిని సమర్పించండి.దీని తరువాత లక్ష్మీదేవిని పూజించండి. అమ్మవారికి తామర పువ్వులు, సింధూరం, అక్షతలు, పసుపు, సుగంధ ద్రవ్యాలు,స్వీట్లు,పండ్లు సమర్పించండి.ఈ రోజున కొత్త ఖాతా పుస్తకాలు, ఇనప్పెట్టెలు, సంపదను కూడా పూజిస్తారు. పూజ సమయంలో 11, 21, లేదా 51 దీపాలను వెలిగించండి. చివరగా మొత్తం కుటుంబంతో కలిసి లక్ష్మీగణేష్ కి హారతి ఇవ్వండి. తర్వాత అందరికీ ప్రసాదం పంపిణీ చేయండి.2025 పసుపు రంగు దుస్తులు ధరించడం దీపావళి సాయంత్రం తులసి మొక్క దగ్గర తొమ్మిది నెయ్యి దీపాలను వెలిగించండి.ఇది ఇంటి నుంచి ప్రతికూల శక్తిని తొలగిస్తుందని,లక్ష్మీ దేవిని ప్రసన్నం అవుతుందని నమ్ముతారు.దీపావళి రాత్రి రావి చెట్టు కిందనూనె దీపం వెలిగించి,వెనక్కి తిరిగి చూడకుండా ఇంటికి తిరిగి వెళ్లండి.అలా చేయడం వల్ల ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయి.దీపావళి పూజ సమయంలో తెలుపు లేదా పసుపు రంగు దుస్తులు ధరించడం శుభప్రదంగా భావిస్తారు.ఇంట్లో ఏదైనా అప్పు ఉంటే దీపావళి నాడు కొత్త ఆర్థిక ప్రణాళిక వేసుకోవడం శుభప్రదం.దీపావళి చీకటిపై వెలుగు,చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుంది. సంపదకు దేవత అయిన లక్ష్మీ దేవిని,జ్ఞానానికి దేవుడైన గణేశుడిని పూజిస్తూ ఈ పండగను జరుపుకుంటారు.ఈరోజుఇంటికిఆనందం,శాంతి, శ్రేయస్సును తీసుకువస్తుందని నమ్మకం.ఈ రోజున లక్ష్మీ దేవిని స్వాగతించడం వల్ల కుటుంబానికిఆనందం,శ్రేయస్సు వస్తుంది.పాఠకుల ఆసక్తి మేరకు.పలువురు పండితుల సూచనలుదీపాలు వెలిగించడం వల్ల చీకటి, ప్రతికూల శక్తి తొలగిపోతుంది.దీపావళి సంబంధాలను బలోపేతం చేయడానికి కూడా ఒక అవకాశం.గమనిక:ఈ వార్తలలో ఇవ్వబడిన సమాచారం మత విశ్వాసాలపై ఆధారపడి ఉంది. పాఠకుల ఆసక్తి మేరకు.పలువురు పండితుల సూచనలు, వారి తెలిపిన అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే.. వీటిలో ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పాఠకులు గమనించాలి.

## హెచ్1బీ వీసా దెబ్బ.. భారీగా లేఆఫ్ లు

**వాషింగ్టన్,సెప్టెంబర్25:**గతవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బీ వ్యవస్థపై తీసుకున్న కొత్త నిర్ణయంతో దేశీయ టెక్ పరిశ్రమకు, భారతీయ వలసకార్మికులకు పెద్ద దెబ్బ తగలనుంది. ప్రముఖ ఆర్థికవేత్తలు మైఖేల్ ఫిరోని, ఏబెల్ రెనీహార్ట్ అంచనాల ప్రకారం.ట్రంప్ పరిపాలన కొత్తగా విధించిన లక్షడాలర్ల హెచ్1బీ దరఖాస్తు రుసుము వల్ల ప్రతినెలా దాదాపు 5,500 ఉద్యోగాలు కోల్పోవాల్సి రావచ్చు అని అంటున్నారు. భారతీయ నిపుణులపై ప్రభావం మొత్తం అమెరికా కార్మిక మార్కెట్లో ఇది పెద్ద సంఖ్యగా కనిపించకపోయినా, టెక్ కంపెనీలు, భారతీయ నిపుణుల మీద ప్రభావం చాలా గణనీయంగా ఉంటుంది.ఎఫ్ఎ24లో హెచ్1బీఅనుమతులలో మూడుశాతం భారతీయులకి సంబంధించినవి బ్లూమ్బర్గ్ నివేదించింది.గత సంవత్సరం 141,000 7 హెచ్1బీ దరఖాస్తులలో దాదాపు 65,000 విదేశాలలో ప్రాసెస్ అయ్యాయి.కొత్త రుసుమువిధించడం వల్ల ఈ దరఖాస్తులు అధికంగా హాని చెందే అవకాశం ఉంది.అనిశ్చితి, అనూహ్యత పెంచేలా ఉందని పేర్కొన్నారు. బోంటా సూచించినట్టుగా హెచ్1బీ వీసా ప్రోగ్రామ్ లేకపోతే, టెక్, ఫైనాన్స్, కన్సల్టింగ్ సంస్థలు సరైన ప్రతిభను పొందలేవు.

# ఓజీ మూవీ రివ్యూ 2025ప్రవన్ కల్యాణ్ యాక్షన్ డ్రామా





**టాలీవుడ్,సెప్టెంబర్25:** సుమారు మూడు సంవత్సరాల వేచి చూడటానికి తర్వాత,పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన యాక్షన్‌గాంగ్‌స్టర్ డ్రామా ప్రపంచ వ్యాప్తంగా థియేటర్స్‌లో విడుదలై, భారీ ప్రీమియర్స్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.సుజీత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా,పవన్ కళ్యాణ్ పాత్రలో నాటకీయంగా కనిపించడమే కాక,బాలీవుడ్ స్టార్ ఎమ్రాన్ హష్మి తెలుగు సినిమా డెబ్యూట్ చేస్తూ,పాత్రలో దొంగతనం,క్రూరతతో ప్రేక్షకులను అలరించేవాడు.కథ నేపథ్యం ముంబైలోని రక్తభరిత వీధులలో సాగుతుంది, వీబి మరియు మధ్య పవర్ మరియు ప్రతీకారం మీద ఆధారపడి పెద్ద ఫేస్‌ఆఫ్‌కి తెస్తుంది.కథా సంగ్రహం:90ల లో,ముంబైలో ఒక పోర్ట్ మేనేజ్ చేస్తాడు.శక్తివంతుడు ఆ పోర్ట్‌ను స్వాధీనం చేసుకొని ముంబైని పాలించాలని కోరుకుంటాడు.అతని చిన్న కుమారుడు పోర్ట్‌లో మిస్సింగ్ కాన్టైనర్ కారణంగా కలకలం సృష్టిస్తాడు.ఆ కాంటైనర్‌లో ప్రమాదకర వస్తువులు ఉన్నాయి.అతను అనేక మందిని హతం చేస్తాడు,ఇందులో కుమారుడూ ఉంది.తదుపరి సంఘటనలలో (ఎమ్రాన్ హష్మి) ఆ కాన్టైనర్‌ను ఏ విధమైన ధరకు అయినా కోరుకుంటాడు. పరిస్థితులు నియంత్రణకి వెలుతురు చూపవు,(పవన్ కళ్యాణ్) ముంబైకు తిరిగి రావడానికి పిలవబడతాడు.వీబి ఎవరు? అతనితో సంబంధం ఏమిటి? అతను ఎందుకు పరితపంలో ఉన్నాడు?పథకం ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానం మీరు స్క్రీన్ మీద చూడవచ్చు.ప్లస్ పాయింట్స్: డైరెక్టర్ సుజీత్, పవన్ కళ్యాణ్‌ని స్టైలిష్ గంగా మరియు మాస్ గంగా చూపించారు.పవన్ కళ్యాణ్ యాక్షన్ సీక్వెన్స్‌ల్లో అద్భుతంగా నటించారు. మొదటి ఫైట్,ఇంటర్వల్ బ్లాక్,పోలీస్ స్టేషన్ సీన్ మరియు రెండవ భాగంలోని యాక్షన్ సీక్వెన్సులు ప్రేక్షకులను మక్కువలో ఉంచుతాయి. ఎమ్రాన్ హష్మి తెలుగు సినిమా డెబ్యూట్‌లో, స్టైల్ మరియు స్వాగ్ తో తన పాత్రను ఆకట్టుకుంటాడు.సంగీతం (థమన్) మరియు సినీమాటోగ్రఫీ (రవి కె. చంద్రన్, మనోజ్ పరమహంస) సినిమాకు అదనపు విలువ కలిపాయి. మైనస్ పాయింట్స్:కథ బలహీనంగా ఉంది,ముందే ఊహించదగినది. సెకండ్ హాఫ్‌లో కొన్ని నిద్రలాగే సీక్వెన్సులు ఉన్నాయి,కేవలం క్లైమాక్స్ మాత్రమే ఆసక్తి కలిగిస్తుంది.కొన్ని సపోర్టింగ్ పాత్రలు, ప్రకాశ్ రాజ్, శ్రియా రెడ్డి,అర్జున్ దాస్,ప్రియాంక మోహన్,బాగా అర్థం వచ్చేలా రాయలేదు. టెక్నికల్ అస్పెక్ట్స్:డైలాగ్స్ సరిగ్గా పని చేస్తాయి, కొన్ని ఎలివేషన్ డ్రైవెన్ సీన్‌లలో బాగా పనిచేస్తాయి.ఎడిటింగ్ (నవీన్ నూలి) కొన్ని సీక్వెన్సుల్లో కట్టుదిట్టంగా ఉంది, రెండవ భాగంలో మరింత కచ్చితంగా ఉండగలిగేది. ప్రొడక్షన్‌విలువలు,ముంబై నేపథ్యాన్నివాస్తవికంగా చూపించడం అద్భుతంగా ఉంది.వెర్డిక్ట్:అనేది పవన్ కళ్యాణ్ అభిమానులకు ప్రత్యేకంగా రూపొందించిన సినిమా.కథ సాధారణమే అయినప్పటికీ,పవన్‌కళ్యాణ్ స్టైల్,యాక్షన్,స్వాగ్‌తో సినిమాతేల్చాడు.యాక్షన్ సీక్వెన్స్‌లు ఫ్యాన్స్‌ను మంత్రముగ్ధంచేస్తాయి.కానీ, బలహీన కథ, పూర్ణంగా రూపొందించని సపోర్టింగ్ పాత్రలు మరియు ఫ్యామిలీఫ్రెండ్లీ కాని విషయాలు కొంత ఆపుతాయి.మొత్తానికి, వీబి ఫ్యాన్స్ కోసం ఫుల్ ఎంటర్టైన్మెంట్; పవన్ కళ్యాణ్ యొక్క స్టైలిష్ యాక్షన్ చూడటానికి సరైన సినిమా.

# బాంగ్లాదేశ్ పై భారత్ గణవిజయం



**న్యూఢిల్లీ,సెప్టెంబర్25:** ఇండియా బాంగ్లాదేశ్‌హైలైట్స్,ఆసియా కప్ 2025,దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ సూపర్ ఫోర్స్ మ్యాచ్‌లో,అభిషేక్ శర్మ (75పరుగులు) అద్భుత ప్రదర్శనతో,వరుణ్ చక్రవర్తి జస్ప్రీత్ బుమ్రా,అక్సర్‌పటేల్,కుల్దీప్ యాదవ్ లపట్టు చేసిన బౌలింగ్ సహకారంతో, ఇండియా బాంగ్లాదేశ్ పై 41 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్‌కి అర్హత సాధించింది.ఇండియా 168/6 స్కోరు చేసింది, బాంగ్లాదేశ్ 19.3 ఓవర్లలో 127 పరుగులకే అవుట్ అయ్యింది.మ్యాచ్ ప్రారంభంలో జస్ప్రీత్ బుమ్రా అత్యంత ప్రభావవంతమైన బౌలింగ్ చేసి,తాన్జిద్ హసన్ టామీమ్ (1)ని త్వరగా అవుట్ చేసాడు. కుల్దీప్ యాదవ్ 3 వికెట్లు తీసి బంగ్లాదేశ్ బౌలర్లపై డోమినెంట్ ప్రదర్శన చూపాడు.బ్యాటింగ్ హైలైట్స్:అభిషేక్ శర్మ 37 బంతుల్లో 75 పరుగులు చేసి, ఇండియా స్కోరును ఉత్కంఠభరితంగా నిలిపాడు.శుబ్మన్ గిల్ (29) తో కలిపి 6.2 ఓవర్లలో 77 రన్స్ ఓపెనింగ్ జోడీని నిర్మించి, భారత్‌కు బలమైన స్టార్ట్ ఇచ్చారు.సూర్యకుమార్ యాదవ్ కీపింగ్ చేసిన నాన్‌స్టాప్ ఫీట్ ద్వారా టీమ్‌లోని ధైర్యాన్ని చూపించారు. బౌలింగ్ హైలైట్స్:అక్సర్ పటేల్ మరియు కుల్దీప్ యాదవ్ వరుసగా వికెట్లు తీసి గేమ్‌ను ఇండియా వైపుకు మార్చారు.వరుణ్ చక్రవర్తి కూడా సమయానికి కీలక బౌలింగ్ ప్రదర్శించారు.జస్ప్రీత్ బుమ్రా ప్రారంభంలో బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ పై ప్రెజర్ పెడుతూ మ్యాచ్‌పై కంట్రోల్ పొందాడు. మ్యాచ్ వివరణ:బంగ్లాదేశ్ టీమ్, జాకర్ అలీ నేతృత్వంలో,టాస్ గెలిచి ఫస్ట్ బౌలింగ్ ఎంచుకుంది. లిట్టన్ దాస్ ఈ మ్యాచ్‌లో పాల్గోలేదు.ఇండియా ఫుల్‌ఫోర్స్ తో లైన్‌అప్ లోకి వెళ్లింది.భారత స్పిన్నర్లు అద్భుతంగా ప్రదర్శన ఇచ్చి,మైదానాన్ని క్రమంగా కట్టుబెట్టారు.ఇండియా ప్లేయింగ్ అభిషేక్ శర్మ,శుబ్మన్‌గిల్,సూర్యకుమార్ యాదవ్,తిలక్ వర్మ,సంజూ సామ్‌సన్,శివం దుబే,హార్దిక్ పాండ్యా,అక్సర్ పటేల్,కుల్దీప్ యాదవ్,జస్ప్రీత్ బుమ్రా,వరుణ్ చక్రవర్తి బాంగ్లాదేశ్ ప్లేయింగ్ సైఫ్ హసన్,తాన్జిద్ హసన్ టామీమ్, లిట్టన్ దాస్,తోవహిద్ హృదయ్, షమీమ్ హుస్సైన్, జాకర్ అలీ,మహేది హాసన్/రిషాద్ హుస్సైన్, నాసుమ్ అహ్మద్, టాస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లామ్/తాన్జిమ్ సాకిబ్, ముస్తాఫిజుర్ రహ్మాన్ హైలైట్స్:ఇండియా 168/6 (అభిషేక్ శర్మ 75) తో బాంగ్లాదేశ్ 127(19.3 ఓవర్లు) పై 41 పరుగుల తేడాతో గెలిచి ఫైనల్‌కి చేరింది.అభిషేక్ శర్మ 25 బంతుల్లో సెం. హాఫ్ సెంచరీ పూర్తి చేశారు, పవర్ ప్లే లో 72 పరుగులు ఎలాంటి అవుట్ లేకుండా చేసినది ప్రత్యేకం.అక్సర్ పటేల్ మరియు కుల్దీప్ యాదవ్ వరుసగా వికెట్లు తీసి గేమ్‌లో ఇంపాక్ట్ చూపారు.భారత జట్టు సరికొత్త ఫీర్‌లెస్ ఆడతో ఆడుతూ,బంగ్లాదేశ్ పై క్లీన్ విజయం సాధించింది.అభిషేక్ శర్మ,జస్ప్రీత్ బుమ్రా మరియు స్పిన్నర్లు ప్రదర్శించిన అద్భుత ప్రదర్శన ఫైనల్‌కి భారత్‌ను విజయవంతంగా తీసుకెళ్లింది.


# షారూక్ ఖాన్‌పై మాజీ నార్కోటిక్స్ ఆఫీసర్ పరువునష్టం కేసు



**బాలీవుడ్,సెప్టెంబర్25:**మాజీ నార్కోటిక్స్ అధికారి సమీర్ వాంఖడే కోర్ట్ ను ఆశ్రయించారు.ఆయన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ది బాడ్స్ ఆఫ్ బాలీవుడ్",ప్రముఖ నటుడు షారూక్ ఖాన్ పై పరువు నష్టం దావా దాఖలు చేశారు.ఈ వెబ్ సిరీస్‌లో ఆయన పాత్రను తప్పుడు విధంగా చూపించడం, అలాగే యాంటీ డ్రగ్ ఏజెన్సీల పనితీరును నెగటివ్‌గా చిత్రించడం వల్ల ప్రజలలో అధికార వ్యవస్థపై అవిశ్వాసం కలిగేలా చేస్తుందని వాంఖడే అభ్యంతరం వ్యక్తం చేశారు.ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన వెబ్‌సిరీస్‌లో నార్కోటిక్స్ ఆఫీసర్ పాత్రను తప్పుగా చూపించినట్లు ఆయన ఆరోపించారు. షారూక్‌తో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ నుంచి వాంఖడే రెండు కోట్ల నష్టపరిహారాన్ని కోరాడు.తనకు వచ్చే నష్టపరిహారాన్ని టాటా మెమోరియల్ క్యాన్సర్ ఆస్పత్రికి ఇవ్వనున్నట్లు చెప్పారు.ఆ వెబ్ సిరీస్‌లో యాంటీ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను నెగటివ్ పాత్రలో చూపించినట్లు ఆరోపించారు.ప్రజా వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే రీతిలో ఆ సిరీస్ ఉన్నట్లు పేర్కొన్నారు. ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్‌లో సమీర్ వాంఖడే క్యారెక్టర్‌ను ప్రేరణతో తీశారు.పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చిన ఆ ఆఫీసర్ ఎవరు డ్రగ్స్ తీసుకుంటున్నారో ఆరా తీస్తాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆ వెబ్‌సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. సమీర్ వాంఖడే గౌరవానికి భంగం కలిగించే రీతిలో కావాలనే పాత్రను సృష్టించారని వాంఖడే తన స్టేట్మెంట్‌లో తెలిపారు.క్రూయిజ్ షిప్‌ను రెయిడ్ చేసిన తర్వాతసమీర్ వాంఖడే,ఆర్యన్ ఖాన్‌కు చెందిన కేసు ప్రస్తుతం ముంబై హైకోర్టులో ఉందని వాంఖడే వాంగ్మూలం ద్వారా తెలిసింది.2021,అక్టోబర్ 3వ తేదీన నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆర్యన్ ఖాన్, అయాజ్ మర్చెంట్,మున్మున్ దమేచాను అరెస్టు చేసింది.నిషేధిత డ్రగ్స్‌ను కలిగి ఉన్నట్లు, అమ్ముతున్నట్లు కేసు బుక్ చేశారు.ఓ క్రూయిజ్ షిప్‌ను రెయిడ్ చేసిన తర్వాత ఆ షిప్‌లో డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో 20 మందిని అరెస్టు చేశారు. ఆ కేసు దర్యాప్తును సమీర్ వాంఖడే చూశాడు.ఆర్యన్ ఖాన్ 25 రోజుల పాటు జైలుశిక్ష అనుభవించాడు.ఆ తర్వాత బెయిల్ దొరికింది.2022,మే నెలలో ఆర్యన్ ఖాన్‌పై ఉన్న కేసుల్ని కొట్టిపారేశారు.నార్కోటిక్స్ ఆఫీసర్ వాంఖడేను బ్లాక్‌మెయిల్ ఆరోపణల కింద విధుల నుంచి తొలగించారు.

# భవిష్యత్తులో భారీగా పన్నులు తగ్గిస్తామని మోదీ హామీ


**న్యూఢిల్లీ,సెప్టెంబర్25:**భారతదేశం ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వేగంగా ఎదుగుతున్న వేళ.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు మరింత ఊరట కలిగించే పన్ను సంస్కరణలను హామీ ఇచ్చారు.ప్రధాని మాట్లాడుతూ.మేము ఇక్కడితో ఆగపోవడం లేదు.ఆర్థిక వ్యవస్థ బలపడుతున్న కొద్దీ పన్ను భారం తగ్గుతూనే ఉంటుంది. ప్రజల ఆశీస్సులతో సంస్కరణలు కొనసాగుతాయని సెప్టెంబర్ 25,2025న గ్రేటర్ నోయిడాలో జరిగిన అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ప్రారంభోత్సవంలో మోదీ ప్రకటించారు.అనేక వస్తువులపై రేట్ల తగ్గి తగ్గింపు సెప్టెంబర్ 4న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని బిఎస్టీ కౌన్సిల్ అనేక వస్తువులపై రేట్లను తగ్గించింది.పన్ను రేట్లను మునుపటి నాలుగు స్లాబ్‌ల నుండి (5,12,18,25) కేవలం రెండు స్లాబ్‌లకు (5మరియు18) సరళతరం చేసింది.2025 కేంద్ర బడ్జెట్‌లో,సంవత్సరానికి రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులకు ఆదాయపు పన్ను లేకుండా చేయడం మరో పెద్ద సంస్కరణగా నిలిచింది.ఈ చర్యలు సాధారణ ప్రజలకు పెద్ద ఊరట కలిగించడమే కాకుండా,వినియోగాన్ని పెంచి ఆర్థిక వ్యవస్థకు మరింత ఊపునిస్తాయని కేంద్రం నమ్ముతోంది.ర్థిక వ్యవస్థ మరింత బలపడుతుంది ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ చర్యలతో ప్రజల చేతుల్లో మరింత డబ్బు మిగులుతుంది. బిఎస్టీ సంస్కరణలు భారత వృద్ధి కథకు కొత్త రెక్కలు ఇస్తాయి. ప్రజలకు పొదుపు పెరిగితే ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అయితే, కేవలం పన్ను సంస్కరణలతోనే కాకుండా, దేశం స్వావలంబన సాధించాల్సిన అవసరాన్ని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టంగా చెప్పారు. పరిశోధన మరియు అభివృద్ధి పై పెట్టుబడులు పెంచాలన్నారు. కొత్త ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.భారతదేశంలో తయారు చేయగల ప్రతి ఉత్పత్తిని భారతదేశంలోనే తయారు చేయాలని పిలుపునిచ్చారు.డాలర్ బలహీనత బంగారం ధరపై



ప్రభావం చూపుతున్నాయి భారతదేశంలో తీవ్రమవుతున్న నీటి కరువు.మేలుకోకుంటే సంక్షోభం తప్పదంటున్న నిపుణులు భారతదేశంలో తీవ్రమవుతున్న నీటి కరువు.మేలుకోకుంటే సంక్షోభం తప్పదంటున్న నిపుణులు భౌగోళిక రాజకీయ సవాళ్లు, వాణిజ్య వివాదాలు ఉన్నప్పటికీ భారత వృద్ధి ప్రయాణం బలంగా ఉందని మోదీ అన్నారు.అయితే తాజా అంతర్జాతీయ పరిణామాలు భారత ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెంచుతున్నాయి.ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా, భారత ఎగుమతులపై 50 శాతం సుంకం విధించింది.దీని వల్ల భారత సంస్థల వ్యాపార నమూనాలు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో, పన్ను సంస్కరణలు భారత ప్రజలకు తాత్కాలిక ఊరటను అందిస్తాయి.కానీ దీర్ఘకాలికంగా దేశంస్వావలంబన దిశగా పయనించాల్సిందే అని ప్రధాని మోదీ స్పష్టంచేశారు.జీఎస్టీ అంటే వస్తువుల మరియు సేవా పన్ను. అయితే కేంద్ర ప్రభుత్వం నోట్లను రద్దు చేసిన తర్వాత జూలై 2017 నుంచి ప్రభుత్వం జీఎస్టీని అమలు చేసింది. ఒక వస్తువును కొనుగోలు చేసినప్పుడు లేదా ఒక సేవను పొందినప్పుడు పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

# ఓటీటీలోకి ధడక్ 2 ఎప్పుడంటే.!

**బాలీవుడ్,సెప్టెంబర్25:**బాలీవుడ్ నుండి వచ్చిన క్రేజీ సీక్వెల్ ధడక్2"ఆగస్ట్ 1న ప్రేక్షకుల ముందుకు వచ్చింది.ఈ చిత్రంలో సిద్ధాంత్ చతుర్వేది,త్రిప్తి డిమ్రిప్రధాన పాత్రల్లో నటించి, కొత్తయంగ్ జెనరేషన్ ప్రేమకథను తెరపై చూపించారు.దర్శకురాలిగా షాజియాఇక్బాల్ పనిచేసి,ఈ కథను క్రమంగా,థ్రిల్లర్ ఎలిమెంట్స్ తోఅందించారు.జీస్టూడియోస్, ధర్మ ప్రొడక్షన్స్, క్లౌడ్9పిక్చర్స్ కలిసి నిర్మించిన ఈ సినిమా,ధర్మ ప్రొడక్షన్స్ సమర్పణలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.ఆగష్టు01న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈచిత్రం మంచి విజయాన్ని అందుకుంది. అయితేతాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సినిమా సెప్టెంబర్26 నుంచిస్ట్రీమింగ్‌కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. తమిళ చిత్రం ‘పరియేరుమ్ పెరుమాళ్‌కి రీమేక్‌గా ఈ చిత్రం తెరకెక్కింది.కథేంటంటే ఈ చిత్రం నిలేష్ (సిద్ధాంత్ చతుర్వేది) విధి అనే ఇద్దరు ప్రేమికుల చుట్టూ తిరుగుతుంది. నిలేష్ అనే అణగారిన




కులానికి చెందిన యువకుడు లా చదువుదామని న్యాయ కళాశాలలో జాయిన్ అవ్వగా.అతడికి విధి అనే ఉన్నత కులానికి చెందిన యువతి పరిచయమవుతుంది.వీరి స్నేహం కాస్తా ప్రేమగా మారాగా.ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఏంటి అనేది ఈ సినిమా కథ.

# ఏఐ టెక్నాలజీ దుర్వినియోగంపై ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన నాగార్జున

**టాలీవుడ్,సెప్టెంబర్25:**టాలీవుడ్ సీనియర్ హీరో అక్కినేని నాగార్జున ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ దుర్వినియోగంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.తన అనుమతి లేకుండా తన రూపాన్ని వాడుకుంటూ కొందరు వ్యాపార ప్రయోజనాల కోసం పని చేస్తున్నారని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. కోర్టులో పిటిషన్ వేసిన నాగార్జున నాగార్జున తరఫున న్యాయవాదులు కోర్టులో వాదిస్తూ,కొన్ని వెబ్‌సైట్‌లు ఏఐసాయంతో ఆయన ఫొటోలు,వీడియోలను మార్చి,అసత్య సమాచారం కలిపిప్రచారంచేస్తున్నట్లు వివరించారు.ఇది ఆయన వ్యక్తిగత హక్కుల ఉల్లంఘన అని పేర్కొన్నారు.అశ్లీల కంటెంట్,టీషర్టుల పై చిత్రాలుటూల్స్ ఉపయోగించి నాగార్జున ఫొటోలను అశ్లీల కంటెంట్లో వాడుతున్నట్లు,అలాగే ఆయన బొమ్మలను టీషర్టులపై ముద్రించి ఆన్‌లైన్‌లోవిక్రయిస్తున్నట్లు కూడా కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది పూర్తిగా అక్రమమని న్యాయవాదులు స్పష్టం చేశారు.ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న సుమారు 14 వెబ్‌సైట్ల(14ను గుర్తించినట్లు తెలిపారు.వీటిపై వెంటనేచర్యలు తీసుకునిసంబంధిత కంటెంట్‌ను



ఇంటర్నెట్ నుంచి తొలగించాలంటూ కోర్టును కోరారు.ఈ నేపథ్యంలో ఇటీవలి కాలంలో బాలీవుడ్ నటి ఐశ్వర్యారాయ్ చేసిన కేసును కూడా ఉదాహరణగా ప్రస్తావించారు.హైకోర్టు స్పందన: వ్యక్తిగత హక్కులకు రక్షణనాగార్జున పిటిషన్‌పై స్పందించిన ఢిల్లీ హైకోర్టు,ఆయన లేవనెత్తిన అంశాలను సీరియస్‌గాపరిగణించినట్లు పేర్కొంది.సెలబ్రిటీల వ్యక్తిగత హక్కులను కాపాడటంలో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది.

# ఫైనల్ చేరిన భారత్




**న్యూఢిల్లీ,సెప్టెంబర్25:**ఆసియా కప్ 2025 క్రికెట్ టోర్నీలో భారత జట్టు అదిరిపోయే ఫామ్‌లో దూసుకెళ్తోంది. ప్రతి మ్యాచ్‌లోనూ క్రమంగా తన ప్రభావాన్ని చూపిస్తూ, క్రమశిక్షణతో కూడిన ఆటతీరు కనబరుస్తూ,ఒకటంటే ఒకటే అన్నట్టు వరుస విజయాలు అందుకుంటోంది.ఇప్పటికే సూపర్-4 దశలో నాలుగు విజయాలు సాధించిన టీమిండియా,బుధవారం జరిగిన ఐదో మ్యాచ్‌లోనూ ఘనవిజయం సాధించి,ఓటమి రుచి చూడకుండా ఫైనల్ బరిలో అడుగుపెట్టింది.ఈ సూపర్-4 మ్యాచ్‌లో భారత బౌలర్లు,బ్యాట్స్‌మెన్లు అందరూ అద్భుతంగా రాణించారు.సమష్టి కృషితోనే 41 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ పై ఆధిపత్యం చెలాయించగలిగారు.ముఖ్యంగా బ్యాట్స్‌మెన్ల ఇన్నింగ్స్,కీలక సమయాల్లో బౌలర్ల కట్టుదిట్టమైన ప్రదర్శనతోనే విజయం సాధ్యమైంది.ఈ విజయం తర్వాత మరో మ్యాచ్ ఫలితంపై ఆధారపడాల్సిన అవసరమే లేకుండా టీమిండియా నేరుగా ఫైనల్‌కి చేరుకుంది.పాకిస్థాన్‌తో గురువారం జరిగే మ్యాచ్‌లో విజయం సాధిస్తేనే మరోవైపు శ్రీలంక అధికారికంగా టోర్నీ నుంచి నిష్క్రమించగా.బంగ్లాదేశ్ తమ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది.పాకిస్థాన్‌తో గురువారం జరిగే మ్యాచ్‌లో విజయం సాధిస్తేనే బంగ్లాదేశ్‌కు ఫైనల్ బెర్త్ దక్కుతుంది. పాక్ గెలిస్తే పాక్ ఫైనల్ చేరుతుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 168 పరుగులు చేసింది.అభిషేక్ శర్మ(37బంతుల్లో 6ఫోర్లు,5సిక్స్‌లతో75) హాఫ్ సెంచరీతో చెలరేగగా.హార్దిక్ పాండ్యా(29 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 38), శుభ్‌మన్ గిల్(19 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 29) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రిషద్ హుస్సేన్(2/27) రెండు వికెట్లు తీయగా.తంజిమ్ హసన్ షకీబ్, ముస్తాఫిజుర్ రెహ్మాన్, మహమ్మద్ సైఫిద్దిన్ తలో వికెట్ తీసారు.హాఫ్ సెంచరీతో పోరాడినా ఫలితం లేకపోయింది.అనంతరం బంగ్లాదేశ్ 127 పరుగులకు ఆలౌటై ఓటమిపాలైంది. ఓపెనర్ సైఫ్ హసన్(51బంతుల్లో 3ఫోర్లు,5సిక్స్‌లతో69) హాఫ్ సెంచరీ తో పోరాడినా ఫలితం లేకపోయింది.పర్వేజ్ హోస్సేన్(19బంతుల్లో 2ఫోర్లు,సిక్స్‌తో21) మినహా మిగతాబ్యాటర్లంతా సింగిల్‌డిజిట్‌కే పరిమితమయ్యారు.భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్(3/18) మూడు వికెట్లు తీయగా.జస్‌ప్రీత్ బుమ్రా(2/18),వరుణ్ చక్రవర్తి(2/29) రెండేసి వికెట్లు పడగొట్టారు.అక్షర్ పటేల్,తిలక్ వర్మ చెరో వికెట్ తీసారు.ఈ మ్యాచ్‌లో కూడా టీమిండియా ఫీల్డర్లు ఐదు క్యాచ్‌లు నేలపాలు చేశారు.ఇందులో నాలుగు క్యాచ్‌లు సైఫ్ హసన్‌వే కావడం గమనార్హం.

# అసెంబ్లీ సాక్షిగా బాలయ్యకు కోపం




**విజయవాడ,సెప్టెంబర్25:**ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో కక్షసాధింపు రాజకీయాలు జరుగుతున్నాయి.నిత్యం ఒకరిపై ఒకరు విషపూరిత వ్యాఖ్యలు చేసుకుంటున్నారు. ఒకరిపై ఒకరు కేసులు వేసుకుంటూ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.అభివృద్ధి పనులపై పూర్తి దృష్టి పెట్టాల్సిన నేతలు నువ్వానేనా అన్నట్లుగా విమర్శించికుంటూ సాగుతున్నాయి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు.తాజాగా అసెంబ్లీ సాక్షిగా బాలయ్య తన కోపాన్ని ప్రదర్శించారు.కైకలూరు బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు గతంలో జగన్ సీఎంగా ఉన్న సమయంలో సినిమా సెలబ్రిటీలు ఆయన ఇంటికి వెళ్లిన సమయంలో అవమానించిన విషయాన్ని ప్రస్తావించారు.ఆ సమయంలో జగన్ సినిమా సెలబ్రిటీలను కలిసేందుకు ఇష్టపడలేదని సినిమాటోగ్రఫీ మంత్రితో మాట్లాడమని చెప్పినట్లు చెప్పుకొచ్చారు.అప్పుడు చిరంజీవి కలగజేసుకుని గట్టిగా మాట్లాడటంతో జగన్ వచ్చి సినిమా వాళ్లను కలిసినట్లు చెప్పారు.ఈ విషయంపై అభ్యంతరం వ్యక్తం చేశారు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ.ఆయన గట్టిగా అడిగితే.ఈయన వచ్చారా?అంత సీన్ లేదన్నట్లు బాలయ్య మాట్లాడారు.